

# మనం

చిత్తూరు | తిరుపతి

శుక్రవారం 1, ఆగస్టు 2025

4 పేజీలు





# దేశంలో అత్యంత నీచమైన పాలన జగన్ రెడ్డిదే

**తనకు తానే మహాత్మునిలా ఫీలవుతున్నాడు**

**జగన్ తీసుకొచ్చే యాప్‌లో అతని బాధితులే మొదట ఫిర్యాదు చేస్తారు**

**నీ బాబాయ్ కూతురు సునీత, నీ చెల్లి, తల్లే ముందుగా ఫిర్యాదు చేస్తారు**

**వైసీపీ పాలనలో కల్తీ మద్యం వల్ల నష్టపోయిన 30వేల కుటుంబాలు ఫిర్యాదుకు సిద్ధం**

**ల్యాండ్ టైటిల్ యాక్ట్, జీఓ 22ఏ బాధితులందరూ ఫిర్యాదుకు సిద్ధంగా ఉన్నారు**

**జగన్‌పై ధ్వజమెత్తిన శాప్ ఛైర్మన్ రవినాయుడు**



తిరుపతి జూలై 31 మనం న్యూస్ : యావత్ భారతదేశంలో అత్యంత నీచంగా, క్రూరంగా రాష్ట్రాన్ని పాలించిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది కేవలం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి మాత్రమేనని శాప్ ఛైర్మన్ రవినాయుడు ఘాటుగా విమర్శించారు. అధికారమదంతో అక్రమాలు, అరాచకాలతో భూమి, ఇసుక, మైనింగ్, మెడికల్, మద్యం వంటి దందాలకు పాల్పడి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది నువ్వు కాదా జగన్ అంటూ మండిపడ్డారు. దోచుకుని దాచుకుందే కాకుండా ముఖ్యమంత్రిగా పనిచేశాననే విషయం మరిచిపోయి రాత్రికి రాత్రే మహాత్మునిలా, గౌతమ బుద్ధునిలా ప్రవర్తిస్తే ప్రజలు నమ్ముతారను కుంటున్నావా జగన్ అంటూ సూటిగా ప్రశ్నించారు. వైసీపీ కార్యకర్తల కోసం ప్రత్యేక యాప్ తీసుకొస్తానంటూ జగన్ విద్వేషాలను రెచ్చగొడుతూ చేసిన వ్యాఖ్యలపై ఆయన ఘాటుగా స్పందిస్తూ తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. జగన్ నీ పాలనలో నష్టపోయిన లక్షలాది కుటుంబాలు నువ్వు తీసుకొచ్చే యాప్‌లో ఫిర్యాదు చేయడానికి సిద్ధంగా ఉన్నాయని అన్నారు. ముందుగా నీ బాబాయ్ కూతురు సునీత, నీ చెల్లి, తల్లి కూడా నువ్వు తీసుకొచ్చే యాప్ లో ఫిర్యాదు చేయబోతున్నారని వెల్లడించారు. వైసీపీ పాలనలో కల్తీ మద్యం వల్ల చనిపోయిన 30 వేల మందికి సంబంధించిన కుటుంబాలు ఫిర్యాదు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని, నువ్వు తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్, జీఓ 22ఏ కారణంగా నష్టపోయిన బాధితులందరూ ఫిర్యాదుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన అరాచకాలన్నింటినీ ఆధారాలతో సహా అప్‌లోడ్ చేయడానికి అన్ని వర్గాల ప్రజలు, బాధితులు సిద్ధంగా ఉన్నారన్నారు. యాప్ పేరుతో అధికారులను భయపెట్టి ప్రభుత్వ పరిపాలనను విచ్ఛిన్నం చేసేందుకు వ్యూహాత్మకంగా కుట్రలకు పాల్పడుతున్నాడంటూ ధ్వజమెత్తారు. వైసీపీ కార్యకర్తల కోసం యాప్ తీసుకొస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం వైసీపీ నేతలపై అక్రమ కేసులు పెడుతుందని, కక్షపూరితంగా వ్యవహరిస్తోందని జగన్ పదేపదే చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఎవరిపైనా అక్రమ కేసులు పెట్టడం లేదని, ప్రజలకు దీనిపై పూర్తి స్పష్టత ఉందని అన్నారు. జగన్ తీసుకొచ్చే యాప్‌లో ఐదేళ్ళ వైసీపీ పాలనలో పంచభూతాలను దోచుకుని చేసిన బాగోతాలను, అరాచకాలను నిక్షిప్తం చేయడానికి బాధితులు సిద్ధంగా ఉన్నారని వివరించారు. నీ పర్యటనల వల్ల ఎవరికి ప్రయోజనమన్నారు. ప్రజల్లోకి వెళ్లి సమస్యలను పరిష్కరించడం మానేసి వారిని చంపేయండి, వీరిని నరికేయండి, రప్పా రప్పా అంటే నీకెందుకు సన్మానాలు, సత్కరాలు చేస్తారు జగన్మోహన్‌రెడ్డి అంటూ ప్రశ్నించారు. జగన్ పర్యటనలకు ప్రభుత్వం ఎక్కడా ఆంక్షలు విధించడం లేదని, ప్రజల్లో సానుభూతి కోసం జగన్ అబద్ధాలు చెప్పేందుకు ప్రయత్నిస్తున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**రోజా నోరు అదుపులో పెట్టుకో..**

మాజీమంత్రి రోజా వ్యాఖ్యలు అత్యంత జుగుప్సాకరంగా ఉన్నాయని, సభ్యసమాజం తలదించుకునేలా నోరు పారేసుకుంటుందని శాప్ ఛైర్మన్ అన్నారు. రోజా కుటుంబం ఎప్పుడైనా ప్రజా సేవ చేసిందా అంటూ మండిపడ్డారు. ఏ రోజైనా మహిళలా ప్రవర్తించావా అంటూ నిలదీశారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి హుందాగా ప్రజాసేవ చేస్తున్నారు కాబట్టే ఆమెకు గౌరవం, అభిమానం, ఆదరణలు లభిస్తున్నాయని, ఏనాడైనా నువ్వు ప్రజాసేవలో గౌరవంగా మెలిగిన సందర్భాలున్నాయా అంటూ గుర్తు చేశారు. నువ్వు ఈరోజు రాజకీయాల్లో ఉన్నావంటే అది సీఎం చంద్రబాబునాయుడు పెట్టిన భిక్షన్నారు. మాట్లాడాలంటే నీకన్నా బలంగా, దారుణంగా మాట్లాడగలమని, కానీ మహిళ అంటే గౌరవముంది కాబట్టే మర్యాదగా మాట్లాడుతున్నామని అన్నారు. మిమ్మల్ని ఐదేళ్లు ఎదుర్కొని, మీ దాడులను తట్టుకుని ఇప్పుడు అధికారంలోకి వచ్చామనే విషయం మరిచిపోవద్దన్నారు. మీ పాలనలో ప్రజలు విసిగిపోయారని, వారు ఎగిరెగిరి తన్నితే మీ పార్టీకి 11సీట్లు వచ్చాయని గుర్తు చేశారు. నీ వింత చేష్టలు తట్టుకోలేక నగరి ప్రజలే నిన్ను ఎగిరెగిరి తన్ని ఘోరంగా ఓడించి ఇంట్లో కూర్చొబెట్టారన్నారు. నీ చేష్టలను చూస్తున్న రాష్ట్రంలోని మహిళలు నవ్వుకుంటున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని ధర్మాసనమే సమర్థించిందని, మీరు చేసే విషప్రచారాలను నమ్మే స్థితిలో ఎవరూ లేరన్నారు. ఏపీకి పరిశ్రమలు రాకుండా వైసీపీ నేతలే అడ్డుపడుతున్నారంటూ శాప్ ఛైర్మన్ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో తిరుపతి టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, టీడీపీ నాయకులు రామగోపీ, శ్రీనివాస్ యాదవ్, తోట వాసుదేవ, రఫీ, రంజిత్ నాయుడు, కొట్టే హేమంత్ రాయల్, దిలీప్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## అమర రాజా విద్యాలయంలో “మోడెల్ యునైటెడ్ నేషన్స్ ఎడిషన్-1” ఘనంగా నిర్వహణ




రేణిగుంట జులై 31,2025 :చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలంలోని దిగువమాఘం గ్రామంలో ఉన్న అమర రాజా విద్యాలయంలో “మోడెల్ యునైటెడ్ నేషన్స్ ఎడిషన్-1” కార్యక్రమాన్ని 31 జూలై 2025న ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో అంతర్జాతీయ దృక్పథం పెంపొందించే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేయబడింది. ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. భరణి, ఐఎఫ్ఎస్ డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ మీనా జ్ఞానదేశికన్, ఎకనామిక్స్ అధ్యాపకురాలు %-% అగాఖాన్ అకాడమీ, హైదరాబాద్ రాళ్లపల్లి సతీష్, అమర రాజా ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. సమకాలీన ప్రపంచానికి అత్యంత ప్రాధాన్యం కలిగినవి. మీలో ఎంతో ప్రతిభ, క్రమశిక్షణ కనిపించింది. గ్రామీణ ప్రాంతంలో ఉండి అంతర్జాతీయ స్థాయిలో జరిగే %వీఖచీ% తరహా అనుభవాన్ని పొందడం చాలా గొప్ప విషయం. మీ అందరికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు.” అని అన్నారు. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సమస్యల పరిష్కార నైపుణ్యాలు, బహుళ కోణాల దృక్పథాన్ని పెంపొందించడంలో ఎంతో సహాయపడతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం , అంతర్జాతీయ స్థాయి విద్యా కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు విశ్వవేదికపై పరిజ్ఞానం కల్పించాలనే లక్ష్యంతో అమర రాజా విద్యాలయం ప్రయత్నించుతోందని పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. జయ వెల్లడించారు.








**శ్రీ ధర్మరాజుల దేవాలయ నిర్మాణానికి భూమి పూజ**

శాంతిపురం మండలం జూలై 31 మనం న్యూస్: శాంతిపురం మండలం కర్లగట్ట గ్రామంలో నెలకొన్న శ్రీ ద్రౌపతి సమేత శ్రీ ధర్మరాజుల దేవాలయ అభివృద్ధికి కొరకు ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ. 5.34 కోట్లు మంజూరు చేశారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా ఆలయ జీర్ణోద్ధరణ కార్యక్రమానికి వేద పండితులతో గురువారం భూమిపూజ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ ఛైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మరియు కుప్పం నియోజకవర్గం ఇంచార్జ్ ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి ఎస్ మునిరత్నం,టీటీడీ బోర్డు మెంబర్ శాంతారాం, కుప్పం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ముఖ్యనాయకులు శాంతిపురం మండలం నాయకులు కార్యకర్తలు కర్లగట్ట చుట్టుపక్కల గ్రామస్తులు పాల్గొన్నారు.

## కలికిరి మండలంలో సామాజిక పింఛన్ల పంపిణీ కి సర్వం సిద్ధం



కలికిరి జూలై 31 మనం న్యూస్:కలికిరి మండలంలో శుక్రవారం ఉదయం 7 గం” నుండి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు ఎంపీడీవో భానుమూర్తి పేర్కొన్నారు. గ్రామ వార్డు సచివాలయ సిబ్బందితో లబ్ధిదారుల ఇంటి వద్దనే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు తమ ఇండ్ల వద్దనే ఉండి పెన్షన్లు తీసుకోవాలని కోరారు. మండల పపరిధిలో కొత్తగా 140 వితంతువు పెన్షన్లు మంజూరైనట్లు తెలిపారు. మంజూరైన కొత్త పింఛన్లు శుక్రవారం నుండి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.








## ఏపీ హజ్ యాత్రికులకు శుభవార్త

**విజయవాడలో కొత్తగా హజ్ ఎంబార్కేషన్ కేంద్రం**

మదనపల్లి, జులై 31,మనం న్యూస్: హజ్ 2026 యాత్రికుల సౌలభ్యం కోసం విజయవాడలో కొత్తగా హజ్ ఎంబార్కేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్., రాష్ట్ర మైనార్టీ వ్యవహారాల ప్రత్యేక సలహాదారుడు ఎం ఏ షరీఫ్,రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్మన్ హాజీ హాసన్ బాషా మరియు సభ్యులు వెల్లడించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 17 ఎంబార్కేషన్ సెంటర్లు ఉన్నప్పటికీ, విజయవాడను కొత్తగా చేర్చడంపై హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఏపీ యాత్రికులు హైదరాబాద్, బెంగళూరు వంటివాటి నుంచి హజ్ యాత్రకు వెళ్లాల్సి వచ్చేది. కానీ ఇప్పటి నుంచి విజయవాడ ఎంబార్కేషన్ ద్వారా నేరుగా వెళ్లే వీలుతో, రాష్ట్ర ప్రభుత్వం మరింత మెరుగైన వసతులు కల్పించగలదన్నారు.




## ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితం ఆనందంగా గడపండి.

**కమిషనర్ ఎన్.మౌర్య**

విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుకులు ఎదుర్కొని ఎంతోకాలం సేవలు అందించి ఉద్యోగ విరమణ చేసిన వారందరూ తమ శేష జీవితం ఆనందంగా గడపాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. ఉద్యోగ విరమణ చేసిన అసిస్టెంట్ ఎగ్జామినర్ రంగయ్య , ఏసిపి బాలాజి లను గురువారం సాయంత్రం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనేది ఉద్యోగులకు సర్వసాధారణమని అన్నారు. తను ఉద్యోగంలో చేరిన నాటి నుండి ఇప్పటి వరకు ఎంతో మంది ప్రజలకు సేవలు అందించి ఉంటారని అన్నారు. ఉద్యోగంలో ఎన్నో ఒత్తిడులు ఎదుర్కొని పనిచేసిన వారు తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని అన్నారు. విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుకులు ఎదుర్కొని సమర్థవంతంగా పనిచేసిన మీరు శేష జీవితం ఆనందంగా గడపాలని డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ అన్నారు. తమతో కలసి విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన మీరు కుటుంబంతో కలసి సంతోషంగా, ఆయురారోగ్యాలతో జీవించాలని అధికారులు , ఉద్యోగులు అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఎగ్జామినర్ రామచంద్రా రెడ్డి, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, డీసీపీ ఖాన్, మేనేజర్ హాసీమ్, తదితరులు పాల్గొన్నారు.




# 10 మంది ఎర్రచందనం స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష

**ఒకొక్కరికి రూ.6లక్షల జరిమానా**

**సంచలన తీర్పు వెల్లడించిన ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి**



తిరుపతి క్రైమ్, జూలై 31,మనం న్యూస్:ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన 10 మంది స్మగ్లర్లు ఒకొక్కరికి ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 6లక్షల చొప్పున జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి గురువారం తీర్పు నిచ్చారు. ఆర్ఎస్ఎస్టీఎఫ్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ పర్యవేక్షణలో గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 59/2019 కేసులో 10 మంది ముద్దాయిలు అరెస్టయ్యారు. వీరు తమిళనాడు లోని తిరువన్నామలై, వేలూరు జిల్లాలకు చెందిన 1. సి. విశ్వనాథన్, 2. డి సేతు, 3. డి. రమేష్, 4. ఎం. సంపత్, 5. వి.రత్నం, 6. ఎం. బూఛాయాన్, 7. జె. కుమార్, 8. సి. ప్రభు 9. ఎం. సురేష్, 10.. సి.రామర్ కాగా, వీరు ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పెరుమాల్లపల్లి బీటు, టీఎన్ పాలెం సెక్షన్ ఎస్వీఎన్పీ డివిజన్ లో పట్టుబడ్డారు. వీరి నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి 10 మంది స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష తో పాటు రూ. 6లక్షల చొప్పున జరిమా కోర్టుకు హాజరు కానీ ప్రభు అనే ముద్దాయికి నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు 9 మందిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులో అతి విలువైన సహజ సంపద అయిన ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడమే కాకుండా, అడవిలోకి అక్రమ ప్రవేశం చేసిన నేరస్తులకు కూడా ఇది ఒక హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ తెలిపారు. ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా సహకరిస్తున్న కోర్టు సిబ్బందిని అభినందించారు.

# ఇలా.. ఐతే ఎలా మరి.. కుదరదు!




**పి 4అమలు పై అవగాహన లేని సిబ్బంది పనితీరు పై ఈ డి వెంకటేశ్వర్ రావు అసంతృప్తి**

చిన్నగొట్టిగల్లు జూలై 31 మనం న్యూస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందినప్పుడే పేదరికం లేని సమాజం ఏర్పడుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్లానింగ్ డెవలప్మెంట్ సొసైటీ ఈడి వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం ఎంపీడీవో ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలను అందించడానికి అర్హులను గుర్తించే విధానం, బంగారు కుటుంబాలపై సచివాలయం సిబ్బంది అవగాహనలు రికార్డుల పరిశీలన వంటి తదితర అంశాలపై ఈడి వెంకటేశ్వరరావు ఆకస్మిక తనిఖీలను చేపట్టారు. ఈ సందర్భంగా ఈ డి వెంకటేశ్వర రావు చిన్నగొట్టిగల్లు సచివాలయ సిబ్బందిని ప్రభుత్వం అమలు చేస్తున్న యాప్లు, వాటిపై ఉన్న అవగాహన గురించి ప్రశ్నించగా కొంతమంది నుంచి సరైన సమాధానం లేకపోవడంతో ఆయన అసంతృప్తిని వ్యక్తం చేశారు. గ్రామస్థాయిలో ఉన్న ప్రతి కుటుంబానికి వెళ్లి సర్వే చేయాలన్నారు.ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల వివరాలు, యాప్లపై పూర్తిగా అవగాహన తప్పనిసరిగా ఉండాలని ఇలా అయితే ఎలా మరి తమ పనితీరును మెరుగుపరచుకోకపోతే కుదరదని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.

ప్రభుత్వం అందించే సంక్షేమంతో ప్రజల మన్ననలు పొందేలా సేవలందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గిడ్డయ్య డిప్యూటీ ఎంపీడీవో సోమశేఖర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులు వెల్ఫేర్ డిజిటల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు

# అన్నా క్యాంటీన్లలో పారిశుధ్యం లోపిస్తే కఠినచర్యలు తప్పవు

**కమిషనర్ ఎన్.మౌర్య**





అన్నా క్యాంటీన్లలో పారిశుద్ధ్యం లోపిస్తే నిర్వాహకులపై కఠినచర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య హెచ్చరించారు. గురువారం ఉదయం నగరంలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్లను, ఎమ్మార్ పల్లి లోని యాచకుల సహాయక కేంద్రాన్ని అధికారులతో కలసి పరిశీలించారు. అన్నా క్యాంటీన్లు పరిశుభ్రంగా లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంలో అన్నా క్యాంటీన్ల నిర్వాహకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్లను సక్రమంగా నిర్వహించక పోతే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్యాంటీన్లోనికి ఆహార పదార్థాలు తీసుకురాక ముందే పరిసరాలను శుభ్రం చేయాలని అన్నారు. మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. టోకెన్లు ఆన్లైన్ ద్వారానే పంపిణీ చేయాలని, నిర్ణీత సమయంలో ఆహార పదార్థాలు ప్రజలకు అందించాలని అన్నారు. ఆహార పదార్థాలు అందించే వారు ఖచ్చితంగా ధరించాలని, ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని అన్నారు. ప్రతి అన్నా క్యాంటీన్ వద్ద సమయాలను తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. యాచకుల పునరావాస కేంద్రంలో ఉన్న వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు, అన్నా క్యాంటీన్ల నిర్వాహకులు పాల్గొన్నారు.

# విద్యార్థి నాయక ఎన్నిక మరియు ప్రమాణ స్వీకారోత్సవం






తిరుపతిటౌన్, జూలై 31,మనం న్యూస్:తిరుపతి స్థానిక శివ జ్యోతి నగర్ లోని శ్రీ చైతన్య పాఠశాలలో ప్రస్తుత విద్యా సంవత్సరానికి విద్యార్థి నాయకులను ప్రత్యక్ష ఎన్నిక పద్ధతిలో ఎన్నుకోవడం జరిగింది. ఆ ఎన్నికలలో గెలిచిన విద్యార్థి నాయకులను పాఠశాల ఆవరణలో ముఖ్యఅతిథులచే పరిచయ మరియు బ్యాడ్జిలబహూకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మహిళా పోలీస్ స్టేషన్ సిఐ శ్రీ తమీమ్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే మంచి నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని ,దేశ నాయకుల్లో చాలామంది విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు పునికి పుచ్చుకునే వారు ఆ దశకు చేరుకున్నారని ,ఏ అలవాటైనా చిన్నప్పటి నుంచే మనిషిలో బీజా వ్యాపనం జరగాలన్నారు .'చిన్ననాటి అలవాట్లు చిరకాలం ముందు కనుక మంచివి నేడు కలిగించుకొమ్ము 'అన్న పెద్దల మాటను అనుసరించి చిన్నప్పటినుంచే మంచి లక్షణాలను అలవర్చుకోవాలన్నారు .నేటి విద్యార్థులు సామాజిక మాధ్యమాల ఉచ్చులో చిక్కుకొని అనేక సమస్యల బారిన పడుతున్నారని, ముఖ్యంగా యువత సెల్ ఫోన్ని ప్రయోజనాత్మకంగా కాక విపరీత ధోరణులకు వినియోగిస్తూ అనేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని విచారం వ్యక్తం చేశారు .క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసం జీవితాన్ని సరిదిద్ద గలదని ఇంట బయట కూడా క్రమశిక్షణను అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న అలిపిరి పోలీస్ స్టేషన్ ఎస్సై అజిత గారు విద్యార్థులు సైబర్ నేరాలకు పాల్పడకుండా ఉండాలంటే నాయకత్వ లక్షణాలు ఎంతో ఉపయోగపడతాయి అన్నారు. విద్యార్థినుల వ్యక్తిగత భద్రతా మరియు స్వీయ రక్షణ కోసం తగు శిక్షణను పొందాలన్నారు. ఇంటా బయట కూడా గుడ్ టచ్ బాడ్ టచ్ లపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ ఎన్నికైన విద్యార్థులు అందరూ తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని, ఆదర్శ నాయకత్వ లక్షణాలను పెం పొందించుకోవాలని చూపిస్తూ విద్యార్థి నాయకులచే ప్రమాణ స్వీకారం చేయించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి నాయకులకు శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం సురేష్ అభినందనలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఆర్ ఐ డాక్టర్ మోహన్ బాబు ,డీన్ రాజశేఖర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వాల్మీకుల ఎస్టీ పునరుద్ధరణకు చలో ఢిల్లీ

**జయప్రదం చేయాలన్న వీఆర్ఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పొదల నరసింహులు**




మదనపల్లె, జూలై 31,మనం న్యూస్: వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఈనెల నాలుగో తేదీ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పొదల నరసింహులు తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో చలో ఢిల్లీ కార్యక్రమం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా వాల్మీకులను ఎస్టీ లో చేరుస్తామంటూ రాజకీయ నాయకులు మోసం చేస్తున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సుబ్రమణ్య కమిటీ వేసి వాల్మీకులను తప్పక ఎస్టిలో చేరుస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. అదేవిధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వాల్మీకులను ఎస్టిలో చేరుస్తామని మోసం చేశారని, అనంతరం తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లు తాము అధికారంలోకి రాగానే వాల్మీకులను ఎస్టీల్లో చేరుస్తామని హామీ ఇచ్చి ఇప్పటికి ఏడాది గడుస్తున్నా ఆ ఊసే ఎత్తలేదన్నారు. అయితే తాము అసెంబ్లీలో ఎస్టీ బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపామని, అక్కడ బిల్లు పాస్ కావాల్సిందని టిడిపి పెద్దలు చెబుతున్నారన్నారు. అయితే కేంద్రం ఎందుకు ఎస్టీ బిల్లును పునరుద్ధరణ చేయలేదు తెలుసుకుంటామన్నారు. ప్రస్తుతం పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న దృష్ట్యా ఈనెల 4వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ నందు అన్ని రాష్ట్రాల వాల్మీకి బిడ్డల తో కలిసి మహా ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామం, ప్రతి పల్లె, పట్టణం, మండల కేంద్రాల నుంచి వాల్మీకి బిడ్డలు తరలివచ్చి తమ హక్కుల సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఢిల్లీలో తమకు సానుకూల స్పందన రాకపోతే తిరిగి విజయవాడలో ఆందోళన కార్యక్రమాలకు చేపడతామన్నారు. తమకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీద నమ్మకం ఉందని, మా నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. లేనిపక్షంలో ఎస్టీ సాధన ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి విజయ మోహన్, జిల్లా ఉపాధ్యక్షులు తరకొండ రఘు, నియోజకవర్గ గౌరవాధ్యక్షులు దేగల రామకృష్ణ, కట్టుబావి మధు, ప్రొద్దుటూరు కమలాకర్, పసుపులేటి సూరి, మేకల భరత్, మేకల గుర్రప్ప, టి. శంకర తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి మోటారుకు మరమ్మత్తులు



ఏర్పేడు జూలై 31 మనం న్యూస్ : ఏర్పేడు మండలం కుక్కల గుంట పంచాయితీ పాయల్ సెంటర్ నందు పది రోజులుగా మోటార్ మరమ్మత్తులకు గురి కావడం జరిగింది. వెంటనే ఏర్పేడు మండల అధ్యక్షులు పేరం నాగరాజు నాయుడుకి గ్రామస్థులు మరియు టిడిపి కార్యకర్త లోకేష్ వర్మ చరవాణి ద్వారా ఫిర్యాదు చేయడం జరిగింది. కార్యకర్తమరియు గ్రామస్థులు ఆదేశాల మేరకు మండలా ధ్యక్షులు ఎంపీడీవో గారికి ఫిర్యాదు చేసి పంచాయతీ సెక్రటరీ పిఎస్ దీప్తి ఆదేశాల మేరకు వెంటనే స్పందించి మోటారుకు మరమ్మత్తులు చేపట్టి తాగునీటి సమస్యను పరిష్కరించారు. గ్రామస్తులు మండలాద్యక్షులు పేరం నాగరాజునాయుడుగారికి మరియు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యానాదయ్య, పూడి మురళి, బిల్లు యువరాజు,డీలర్ జయశేఖర్ రాజు,మణిరాజు పాల్గొన్నారు.

## తిరుమల యాత్రికులకు అల్పాహారం వితరణ



పలమనేరు జూలై 31 మనం న్యూస్: తమిళనాడు క్రిష్ణగిరి కి చెందిన పాదయాత్రీకులు తిరుమలకు వెళుతూ పలమనేరు మార్గమధ్యంలో పలమనేరు కు చెందిన నేషనల్ హ్యూమన్ రైట్స్ నేషనల్ సెక్రెటరీ ద్వారా పూల గుచ్చం మరియు అల్పాహార ప్యాకెట్లను అందుకున్నారు.ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ తిరుమల యాత్ర అతి పవిత్రం అని ఇటువంటి యాత్ర చేసే సందర్భంలో భక్తులకు బాసటగా నిలిచిన మధుమోహన్రావు సేవలు అమోఘమని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. మధుమోహన్రావు మాట్లాడుతూ వేలకొద్ది సేవా కార్యక్రమాలు చేశానని దేవుడు నాకు శక్తి ఇచ్చినన్ని రోజులు సేవా కార్యక్రమాలు చేస్తూ ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో తిరుమల పాదయాత్రీకులు మరియు సామాజిక సేవా కార్యకర్త మధుమోహన్రావు పాల్గొన్నారు.

## ఆధార్ కార్డు నమోదు కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది





వెదురు కుప్పం. మనం న్యూస్ జూలై 31: వెదురుకుప్పం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపిడిఓ పురుషోత్తం, అధ్యక్షతన, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆధ్వర్యంలో 0 నుండి 6 సంవత్సరాల పిల్లలకి ఆధార్ నమోదు గురించి గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులు మరియు అంగన్వాడీ కార్యకర్తలకి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ పురుషోత్తం, మాట్లాడుతూ 0 నుండి 6 సంవత్సరాల పిల్లలలో ఇప్పటికీ ఆధార్ నమోదు చేసుకోకుండా ఉన్న పిల్లలందరికీ జనన సర్టిఫికెట్లతో ఆధార్ నమోదు కేంద్రాలలో ఆధార్ కార్డ్ నమోదు చేసుకునేలాగా తల్లిదండ్రులని మోటివేట్ చేసి, ప్రభుత్వ పథకాల అమలుకు ఆధార్ కార్డు ప్రాధాన్యతను తెలియజేసి ఆధార్ నమోదు 100 శాతం పూర్తి చేయించవలసిందిగా ఆధేశించడ%శీ% జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ శకుంతల, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ గాయత్రి, గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొనడ%శీ% జరిగింది.

## జనసేన ఆర్థిక సహాయం: నాగభూషణ రాయల్



సోమల జూలై31 మనం న్యూస్: సోమల మండలం ఆవులపల్లి పంచాయతీ, కొత్తూరులో ఏనుగుల దాడిలో మృతి చెందిన రామకృష్ణంరాజు కుటుంబాన్ని జనసేన మండల పార్టీ అధ్యక్షుడు గురువారం నాగభూషణం రాయల్ పరామర్శించారు. పార్టీ నాయకులతో కలసి బాధిత కుటుంబానికి మండల జనసేన పార్టీ తరఫున 40 వేల రూపాయలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామకృష్ణంరాజు ఇంటికి పెద్ద దిక్కుగా ఉండటం వల్ల కుటుంబ ఆర్థిక పరిస్థితి దీనంగా ఉండటం వలన ఆ కుటుంబానికి ప్రభుత్వం నుంచి వారి పిల్లలకు ఏదైనా ఒక ఉద్యోగం కల్పించాలని డిప్యూటీ సీఎం అటవీ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ అభ్యర్థిస్తామని పేర్కొన్నారు. సోమల మండలంలో ఏనుగుల దాడులు ఎక్కువగా ఉండటంతో రైతులు పొలాలలోకి వెళ్లలేకపోతున్నారు. అటవీ సమీప ప్రాంత ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారని. సంరక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి పవన్ కళ్యాణ్ ను తెలియజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోలా రామకృష్ణ, కైవారం మురళి, మణికంఠ, డాక్టర్ హరి నారాయణ, బండారి రఘు, సిమెంట్ ప్రసాదు, షబ్బీర్, జాకీర్, శ్రీనివాసులు నాయుడు, మనోజ్ కుమార్, అభిరామ్, సోము, అభిషేక్, అష్రాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించిన పంచాయతీ అధికారులు



పూతలపట్టు జూలై 31 (మనం న్యూస్):నాంచారమ్మ బోరు మరమ్మత్తులు చేపట్టి తాగునీటి సమస్యకు పరిష్కారం చూపిన పంచాయతీ అధికారులకు సర్పంచులకు తిమ్మిరెడ్డి పల్లె గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు పంచాయతీ అధికారులు గురువారం పూతలపట్టు మండలం తిమ్మిరెడ్డి పల్లి తేనెపల్లి చెరువు కట్టపై వెలసిన నాంచారమ్మ ఆలయం హ్యాండ్ బోరు మరమ్మతులు చేపట్టిన తిమ్మిరెడ్డిపల్లి సర్పంచ్ చిట్టెమ్మ పంచాయతీ అధికారులు బేబీ. మహేష్.ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ గత మూడు నెలలుగా ఆలయం వద్ద త్రాగునీటి సమస్యతో భక్తుల ఇబ్బంది పడేవారు దీన్ని దృష్టిలో పెట్టుకొని గురువారం హ్యాండ్ బోరు మరమ్మతులు చేపట్టి త్రాగునీటి సమస్యను పరిష్కరించామని తెలిపారు. దీంతో ఆలయానికి వచ్చే భక్తులకు త్రాగునీటి సమస్య చేరిందనే ఆరో ఆనందం వ్యక్తం చేశారు

## నెరబైలు పీ హెచ్ సి లో స్విమ్స్ వైద్య సేవలు

**డాక్టర్ సుమంత్ ఆధ్వర్యంలో ఉచితంగా క్యాన్సర్,స్క్రీనింగ్ పరీక్షలు**




చిన్నగొట్టిగల్లు జూలై 31మనం న్యూస్ :టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) గురువారం ఎర్రవారిపాలెం మండలం,నెరబైలు పిహెచ్ సిలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించారు.డాక్టర్ సుమంత్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ప్రజలకు ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై చిత్రపటాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయన్నారు . బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వికాస్, అశ్విత ఆరోగ్య విస్తరణాధికారి నరసింహ ప్రసాద్,ఏఎన్ఎంలు ఎంఎల్ హెచ్ పిలు, ఆశాలు, కూటమి నాయకులు దేశిరెడ్డి, వేణుగోపాల్,కేశవులు నాయుడు,మురళి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## మీ జీవితం మీ చేతిలోనే!

### హెల్మెట్ లేని ప్రయాణం సురక్షితం కాదు!: సీఐ కృష్ణమోహన్



పూతలపట్టు జులై 31( మనం న్యూస్)బీ మీ జీవితం మీ చేతిలోనే ఉందని హెల్మెట్ లేని ప్రయాణం సురక్షితం కాదని పూతలపట్టు సి ఐబికృష్ణ మోహన్ వాహనాలను నడిపే వాహనదారులకు హితబోధ చేశారు తెలిపారు హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదాలు అరికడదామని పూతలపట్టు సీఐ కృష్ణ మోహన్ అన్నారు. గురువారం మండలంలోని రంగంపేట క్రాస్ బ్రిడ్జి వద్ద తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ కృష్ణమోహన్ మాట్లాడుతూపిల్లలు ఆనందంగా ఉండాలని ఉద్దేశంతో కూలినాలి చేసి స్కూటర్లో కొని వాళ్ళకి ఇస్తూ ఉంటారు దీనివలన రోడ్డు ప్రమాదల గురై వాళ్లు తల్లిదండ్రుల కాకుండా ఇబ్బందులు పడుతూ ప్రాణాల మీదకు తెచ్చుకున్న సంఘటనలు ఎన్నో మనం నిత్యం చూస్తూ ఉంటా ము ఇవంతా పిల్లల తల్లిదండ్రులు గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు వాహందారులు హెల్మెట్ ధరించాలని ఫోర్ వీలర్స్ వాహన డ్రైవర్లు సీట్ బెల్ట్ పెట్టుకుని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. ప్రతి డ్రైవరు కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని డ్రైవింగ్ చేయాలన్నారు. హెల్మెట్ లేనివారికి లైసెన్స్ లేని వారికి సీట్ బెల్ట్ వేసుకొని వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ తనిఖీల్లో ట్రైనింగ్ ఎస్సై తేజస్విని. సిబ్బంది దయాలన్. గోపి. ప్రకాష్. గిరి తదితరులు ఉన్నారు

## పథకాల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం



తంబళ్లపల్లి జులై 31 మనం న్యూస్:హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలమైందని పద్మశాలి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ సురేంద్రనాథ్ తెలిపారు. గురువారం తంబళ్లపల్లె మండలం కోటకొండలో వైసీపీ నేతలు బాబు షూరిటీ, మోసంగ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేవని అన్నారు.

## జీవాలకు నీలి వ్యాధి టీకాలు



తంబళ్లపల్లి జులై 31 మనం న్యూస్:వర్షాకాలంలో కాలంలో గొర్రెలు, మేకలకు ముందస్తుగా నీలి నాలుక వ్యాధి టీకాలు వేయించాలని పశువైద్య శాఖ సుమిత్ర సూచించారు. గురువారం స్థానిక పశు వైద్యశాలలో వైద్యాధికారి విక్రంరెడ్డితో కలసి పశువులకు ఎద సూదులు వేశారు. పాడి ఆవులకు పాలు పితికిన తరువాత గంటపాటు నిలబడి ఉండేలా మేత ఇవ్వడం ద్వారా పొదుగు వాపు వ్యాధి నివారించవచ్చన్నారు. సాయంత్రం వేళల్లో వేపాకు పొగ వేయడం ద్వారా దోమకాటు నుంచి రక్షించవచ్చన్నారు.


## విజయ గణపతి ఆలయ మహా కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొన్న తలపా దామోదరం రెడ్డి



శ్రీకాళహస్తి, జూలై 31, మనం న్యూస్: శ్రీకాళహస్తి మండలం విశాల్ లక్ష్మీ నగర్ నందు నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ విజయ గణపతి దేవాలయ మహా కుంభాభిషేక మహోత్సవంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి పాల్గొన్నారు. ఆయనను ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు,ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, మండల యువజన అధ్యక్షులు నవీన్, ఆంటోనీ, పురుషోత్తం, మౌలా, పుట్టారెడ్డి, విజయ్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు

## ఆసుపత్రిలో పేదలకు ప్రాధాన్యత ఇవ్వండి

### బర్డ్ డైరెక్టర్ జగదీష్ కు సిపిఎం నేత కందారపు మురళి విజ్ఞప్తి



తిరుపతి జులై 31 మనం న్యూస్ : బర్డ్ ఆసుపత్రిలో పేదలకు ప్రాధాన్యతనిచ్చి, ఆపరేషన్లు ఆలస్యం కాకుండా చూడాలని బర్డ్ ఆసుపత్రి డైరెక్టర్ జి. జగదీష్ కు సిపిఎం నేత కందారపు మురళి విజ్ఞప్తి చేశారు. గురువారం నాడు జగదీష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కందారపు మురళి బర్డ్ ఆసుపత్రి పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. సామాన్యులకు ప్రాధాన్యత నిచ్చి వారికి తోడ్పడేందుకు నిర్దిష్ట చర్యలు తీసుకుంటున్నామని, దశలవారీగా ఆసుపత్రిని బలపరుస్తున్నామని, పేదలకు, సామాన్య ప్రజలకు బర్డ్ అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు.

## శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపాలి.



చంద్రగిరి: పదవీ విరమణ తర్వాత మీ శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని రీజనల్ జాయింట్ డైరెక్టర్ నిర్మల్ కుమార్ ప్రియా అన్నారు. చంద్రగిరి ప్రభుత్వ పాలిటెక్నిక్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎస్. సుకుమార్ మరియు జనరల్ సెక్షన్ విభాగ అధిపతి డాక్టర్ టి. నరసింహారెడ్డి ల పదవీ విరమణ మహోత్సవం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రీజనల్ జాయింట్ డైరెక్టర్ నిర్మల్ కుమార్ ప్రియా డాక్టర్ ఎం.ఎస్. సుకుమార్ ని ఉద్దేశించి 43 ఏళ్ల సుదీర్ఘ పదవీకాలం లో ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ డిప్యూటీ డైరెక్టర్లు బి. నాగేశ్వరరావు, విజయభాస్కర్, బెహరా శ్రీనివాసులు మరియు సుమారు 30 మందికి పైగా వివిధ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్లు హాజరయ్యారు. పదవి విరమణ పొందుతున్న వారిని ఘనంగా సన్మానించి అభినందనలు

## జాతీయ సాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన బి.యెన్ కండ్రిగ విద్యార్థిని


బి ఎన్ కండ్రిగ, జులై 31, మనం న్యూస్: బి.యన్ కండ్రిగ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు పదవ తరగతి చదువుతున్న పి.సంజన జులై 25 నుంచి 28 వరకు జరిగిన నేషనల్ అసోసియేషన్ కబడ్డీ టోర్నమెంట్ అండర్ 17 విభాగం నందు పంజాబ్ రాష్ట్రంలో ఉన్న చండీగర్ ప్రాంతంలో పాల్గొనింది, ప్రధానోపాధ్యాయులు కే రమణయ్య, వ్యాయామ దర్శకులు ఈ మస్తానయ్య ఎస్.హరిబాబు, మ్యాజిక్ బస్సు కోచ్ డి.రాంబాబు విద్యార్థిని అభినందించారు. ఈ విద్యార్థికి కబడ్డీ పోటీలలో పాల్గొనడానికి సహాయ సహకారాలు అందించిన మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా భానోదయ కలంకారి 15వ వార్షికోత్సవం



శ్రీకాళహస్తి, జూలై 31, మనం న్యూస్: పట్టణంలోని శుక్రబ్రహ్మాశ్రమం వద్ద ఉన్న భానోదయ కలంకారి 15వ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి,ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి చైర్మన్ పసుపులేటి హరి ప్రసాద్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు, వారిని భానోదయ కలంకారి యాజమాన్యం కలంకారి దుశ్శాలవులతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.శ్రీకాళహస్తిలోని భానోదయ కలంకారి చేస్తున్న కలంకారి కళ ఎంతో అద్భుతంగా ఉందని కొనియాడారు, శ్రీకాళహస్తికి తలమానికమైన కలంకారి కళల యొక్క ఖ్యాతిని దశ దిశల వ్యాప్తి చేస్తున్న భానోదయ కలంకారి యాజమాన్యానికి మరియు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, కలంకారి కళలు దేశ విదేశాల్లో కూడా మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు, జనసేన ఉమ్మడి జిల్లా కార్యదర్శి కొట్టేసాయి, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## హిట్లర్ పరిపాలన తెచ్చింది జగనే: ఎం సుబ్బయ్య



శ్రీకాళహస్తి జూలై 31, మనం న్యూస్, హిట్లర్ పాలన తెచ్చింది జగనే చంద్రబాబునాయుడు కాదు భూమన కరుణాకర్ రెడ్డి అది తెలుసుకోండి అని ఆంధ్రప్రదేశ్ స్టేట్ గిరిజన సలహా మండల సభ్యులు.ఏం. సుబ్బయ్య అన్నారు. 2019 నుంచి 2024 దాకా ఈ రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చింది వైసిపి ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దాంట్లో భాగంగా తిరుపతిలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను నాయకులను ఆరోజు శాసనసభ్యులుగా ఉన్నటువంటి భూమా కరుణాకర్ రెడ్డి చిత్రహింసల గురి చేశారన్నారు. ప్రతి ఒక్కరు పైన బైండోవర్ కేసులు పెట్టి. మర్డర్ కేసులు పెట్టి అత్యా నేరాల కింద అరెస్టు చేసి ఎంతోమంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నాయకులను జైల్లో పెట్టించింది ఆరోజు మీరు కాదా అని హెద్దేవా చేశారు. ఈరోజు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఈరోజు భూమన కరుణాకర్ రెడ్డి చెప్తా ఉంటే చాలా సిగ్గుచేటుగా ఉంది . ఒక్కసారి మీరు వెనక్కి వెళ్లి చూసుకుంటే చాలా మంచిది. ఇంకొకసారి చంద్రబాబు నాయుడు గురించి గానీ తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ కూటమీ ప్రభుత్వం గురించి గానీ తప్పుగా మాట్లాడితే మేము కూడా ఊరుకునేది లేదన్నారు.

## దిగ్విజయంగా రాయలవారి రాయల్ మార్చ్.



చంద్రగిరి జూలై 31 మనం న్యూస్: రాయలవారి జయంతిని ప్రభుత్వం మరియు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారకంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ రాయల్ పీపుల్స్ ఫ్రంట్ (ఆర్ పి ఎఫ్) నిర్వహించిన పాదయాత్రకు విశేష స్పందన లభించి దిగ్విజయంగా సాగింది. ఈ సందర్భంగా రాయల్ పూపుల్స్ ఫ్రంట్ సెంట్రల్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు మాట్లాడుతూ ఇది ప్రారంభం మాత్రమేనని శ్రీకృష్ణదేవరాయలు జయంతిని ప్రభుత్వం, తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహించని పక్షంలో భారీ ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. రాయలసీమ నుంచే కాక విజయవాడ, గుంటూరు తదితర ప్రాంతాల నుంచి కూడా పెద్దమొత్తం లో రాయల్ పీపుల్స్ ఫ్రంట్ (ఆర్ పి ఎఫ్) సెంట్రల్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు, బలిజ కుల సంఘాల ప్రతినిధులు, కుల పెద్దలు హాజరై విజయవంతం చేశారు. చంద్రగిరి రాయలకోట నుండి పాదయాత్రగా వెళ్లి అలిపిరి చేరుకొని అలిపిరి పాదాల వద్ద కొబ్బరికాయలు కొట్టి తదుపరి టిటిడి అడ్మినిస్ట్రేషన్ భవనం ఇఓ కార్యాలయంలో వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్పిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు రెడ్డి శేఖర్ రాయల్, చంద్రగిరి మునిరత్నం రాయల్, విజయవాడ పోరుమామిళ్ల ఈశ్వర్, గుంటూరు అమ్మ శ్రీనివాస్ నాయుడు, పుత్తూరు గోపి రాయల్, నగిరి బాబు, పిచ్చాటూరు త్యాగరాజు, పులివెందల అల్లం రంగనాయకులు, కడప శ్రీపతి, చక్రవర్తి, చిత్తూరు కోటేశ్వరరావు, పూతలపట్టు హేమాద్రి, పుంగనూరు రాఘవ, ఎర్రవారిపాళెం రఘు, రెడ్డప్ప, బాల పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

### మున్సిపల్ సిబ్బందికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశం



మదనపల్లి, జులై 31,మనం న్యూస్: మదనపల్లి పట్టణంలో రానున్న కాలంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా మున్సిపల్ అధికారులను ఆదేశించారు. గురువారం మున్సిపల్ కార్యాలయం కమిషనర్ ఛాంబర్ లో సచివాలయ ఎమ్యూనిటీస్ సెక్రటరీల తో నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల కారణంగా నీటి ఎద్దడి నెలకొందని, ప్రజలకు తాగనీటి కష్టాలు తలెత్తకుండా ముందుగా జాగ్రత్త చర్యలు చేపట్టి, పెద్ద ఎత్తున బోర్లు డ్రిల్ చేయించాలని సచివాలయ సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల, తెలుగుదేశం పార్టీ నాయకులు తులసి రామకృష్ణ, మెడికల్ షాప్ రమేష్ రెడ్డి, పోతబోలు సుధాకర్ పెద్ద ఎత్తున సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## వైకాపా ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు



చౌడేపల్లి జూలై 31 మనం న్యూస్: వైకాపా ఆధ్వర్యంలో గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎంపిక చేస్తున్నారు ఆ పార్టీ మండల అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మండలంలోని పెద్ద ఎల్లకుంట్ల కొండయ్య గారి పల్లి చింతమాకులపల్లి పుదిపట్ల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు వైకాపా గ్రామ కమిటీతోపాటు అనుబంధ కమిటీలను సైతం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నాగభూషణ్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు రుక్మిణమ్మ మిద్దింటి శంకర్ నారాయణ రవిచంద్ర రెడ్డి సుధాకర్ రెడ్డి షంషేర్ వెంకటరెడ్డి జంగాలపల్లి రమణ రమేష్ శేఖర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వైష్ణవి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు





చౌడేపల్లి జూలై 31 మనం న్యూస్: మండలంలోని పంచాయతీ కేంద్రం పుదిపట్లలో గల స్వయంభు వైష్ణవి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రావణమాసాన్ని పురస్కరించుకొని ఆలయంలో పలు కార్యక్రమాలు జరుగుతున్నాయి ఈ క్రమంలో ప్రధాన అర్చకురాలు శ్రావణి ఆధ్వర్యంలో ఉదయాన్నే స్వయంభు వైష్ణవి దేవి అభయ ఆంజనేయస్వామి నాగ భైరవ మూర్తులకు విశేష అలంకరణ పూజలు నిర్వహించారు శ్రావణమాసంలో వివిధ రకాలుగా పూజలు జరుగుతాయని అమ్మవారి అర్చన కార్యక్రమంలో పాల్గొని కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కర్త వినోద్ కుమార్ రెడ్డి తెలిపారు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు

## బోడి రెడ్డి చిన్నారెడ్డి శుభస్వీకరణ కార్యక్రమం

### మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి



వెదురుకుప్పం, మనం న్యూస్ జూలై 31: వెదురు కుప్పం మండలంలోని వెదురు కుప్పం పంచాయతీ సంతపల్లి గ్రామంలో బోడి రెడ్డి చిన్న రెడ్డి శుభ స్వీకరణ కార్యక్రమంలో ఆ కుటుంబ సభ్యులకు వైసీపీ అండగా ఉంటామని మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి హామీ ఇచ్చారు. గురువారం సంత బైలు గ్రామం లో శుభస్వీకరణ కార్యక్ర మానికి మాజీ డిప్యూటీ సీఎం హాజరై ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. సర్పంచ్ పెద్దిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి, నాయకులు బట్టే సుబ్రహ్మణ్యం, ధనుంజయ రెడ్డి మాజీ సర్పంచ్ రామచంద్ర రెడ్డి దేవరాజు రెడ్డి, లోకనాదరెడ్డి, నరేష్ రెడ్డి, పరమేష్ రెడ్డి, బోజ్జారెడ్డి, భాస్కర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పిఎం సురక్ష బీమా యోజన పథకం 2 లక్షలచెక్కు పంపిణీ

### చేసిన యూనియన్ బ్యాం కుమేనేజర్ విజయ సాగర్



పూతలపట్టు జూలై 31 (మనం న్యూస్): ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి పూతలపట్టు మండలం పేట మెట్ట నందుగల యూనియన్ బ్యాంకు మేనేజర్ విజయసాగర్ పిఎమ్ సురక్ష బీమా యోజన పథకం ద్వారా మంజూర అయినా రెండు లక్షల ప్రియం చెక్కును కుటుంబ తల్లిదండ్రులకు అందించారు దీనికి సంబంధించిన వివరాల మేరకు “పాకాల మండలం పెద్దబ్బాయినపల్లి గ్రామానికి చెందిన ఎం భాస్కర్ కుమారుడు ఎం కిషోర్ ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నాడు ఇతను పూతలపట్టు మండలం పేట మెట్ట గ్రామంలో ఉన్న యూనియన్ బ్యాంకు లో ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం కింద 20 రూపాయలు చెల్లించి ప్రీమియం తీసుకున్నాడు ఈ యువకుడు కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు ఇతనికి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం కింద రెండు లక్షల రూపాయలు ప్రీమియం మంజూరు అయింది ఇదుకు సంబంధించిన చెక్కును బ్యాంకు మేనేజర్ విజయసాగర్ ఎం ఆర్ గురువారం కిషోర్ తండ్రి భాస్కర్ కి రెండు లక్షల రూపాయల చెక్కును అందజేశారు ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ పి ఎం ఎస్ బి వై.. పీఎం జె జె వై స్కీములో 20 రూపాయలు ఏడాదికి 436 రూపాయలు చెల్లిస్తే నాలుగు లక్షల రూపాయలు బీమా పొందే అవకాశం ఉందన్నారు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రేపు ఎంబియూలో కాన్వొకేషన్, గ్రాడ్యుయేషన్ ప్రదానోత్సవం: రిజిస్ట్రార్ కె.సారధి





చంద్రగిరి: మండలంలోని ఏ రంగంపేట సమీపంలో సాయినాథ్ నగర్ వద్ద ఉన్న మోహన్ బాబు విశ్వవిద్యాలయం రెండవ కాన్వొకేషన్, శ్రీ విద్యానికేతన్ ఇంజనీరింగు కాలేజి 14వ గ్రాడ్యుయేషన్ డే ను శనివారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఎం బి యూ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సారధి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు రెండవ తేదీ ఉదయం 10 గంటలకు యంబియు ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా భారత రాజ్యసభ సభ్యులు ప్రఫుల్ పటేల్ హాజరవుతున్నారని, విశ్వవిద్యాలయ ఛాన్సలర్ డాక్టర్ మోహన్ బాబు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. విశిష్ట అతిధులుగా ప్రొ-ఛాన్సలర్ మంచు విష్ణు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు వినయ్ మహేశ్వరి, వైస్-ఛాన్సలర్ ఆచార్య నాగరాజ రామారావు, పాల్గొంటారని తెలిపారు.. ప్రత్యేక అతిధులుగా పద్మభూషణ్ అవార్డు గ్రహీత, జాతీయ విశ్వ హిందీ పరిషత్ అధ్యక్షులు అయిన డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ పాల్గొంటున్నారు. యంబియు ద్వారా 866 మంది విద్యార్థులు, శ్రీ విద్యానికేతన్ ఇంజనీరింగు కాలేజి నుండి1698 మంది విద్యార్థులు గ్రాడ్యుయేషన్ పట్టాలను అందుకోబోతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ సంగీత విద్వాంసుడు ఆనందన్ శివమణికి, విశిష్ట రాజకీయ నాయకుడు, ప్రముఖ పాత్రికేయుడు మరియు మహారాష్ట్రకు చెందిన లోక్ మత్ పత్రిక అధ్యక్షుడు అయిన విజయ్ జవహర్ దార్డాకు మోహన్ బాబు విశ్వవిద్యాలయం డాక్టరేట్ ను ప్రదానం చేస్తున్నట్లు చెప్పారు.

## మెగా జాబ్ మేళాకు విశేష స్పందన


### 112 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక





బి.కొత్తకోట జూలై 31 మనం న్యూస్ :పట్టణంలోని స్థానిక రంగసముద్రం రోడ్డు నందు గల ఆదిత్య డిగ్రీ కళాశాలలో గురువారం ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి సహకారంతో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీ యువకులు నుండి విశేష స్పందన లభించింది. ఈ జాబ్ మేళాకు ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీడీవో కృష్ణవేణి మరియు ఎంఈఓ రెడ్డి శేఖరలు మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని తెలిపారు. ఈ జాబ్ మేళాలో 284 మంది పాల్గొనగా 112 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. ఎంపికైన విద్యార్థులకు నియామక పత్రాలను అందజేశారు. జాబ్ మేళాలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ ప్రసాద్,వైస్ ప్రిన్సిపల్ బి.రాజేంద్ర నాయక్,డిస్టిక్ ప్లేస్మెంట్ ఆఫీసర్ వెంకటేష్,కో-ఆర్డినేటర్ రేవతి మరియు అధ్యాపకులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రసాద్ మాట్లాడుతూ తరచూ తమ కళాశాలలో నిరుద్యోగుల జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరై విద్యార్థులు సామర్థ్యాన్ని బట్టి తమ కంపెనీలకు ఎంపిక చేసుకుంటున్నారన్నారు. ముందు మరిన్ని జాబ్ మేళాలు నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. జాబ్ మేళాను జయప్రదం చేసిన కంపెనీల ప్రతినిధులు,అధికారులు,విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## మాజీమంత్రి పెద్దిరెడ్డిని కలిసిన వైఎస్ఆర్సిపి నాయకులు



బి.కొత్తకోట జులై 31 మనం న్యూస్ : మాజీ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని తంబళ్లపల్లె నియోజకవర్గం, బి.కొత్తకోట పట్టణ వైసిపి అధ్యక్షుడు సి.ఆర్ చిన్నికృష్ణ,వైసిపి నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు అభిలాష్ రెడ్డిలు గురువారం తిరుపతిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అరెస్టుకు సంబంధించిన విషయాలపై వారు చర్చించారు. కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని,లిక్కర్ స్కాం కేసులో అక్రమ కేసులతో ఎంపీని అరెస్టు చేశారని,త్వరలోనే ఆయన బయటికి వస్తారని మంత్రి తెలిపారన్నారు. కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరించాలని,వారి దౌర్జన్యాలు,అరాచకాలపై పోరాడి ప్రజల పక్షాన నిలవాలని సూచించారన్నారు. కూటమి ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను సానుకూలంగా మలుచుకుని స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారన్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రజలకు పెద్దిరెడ్డి కుటుంబం ఎప్పుడూ అండగా ఉంటుందని,ప్రస్తుతం ఎంపీ మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేసి జైల్లో ఉంచారని,కావున వైసిపి శ్రేణులంతా ఆ కుటుంబానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఎంపీ మిథున్ రెడ్డి త్వరలోనే అక్రమ కేసులు నుండి కడిగిన ముత్యంలో బయటకు వస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు.